JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి | గురువారం 28-05-2026

Medchal - Malkajgiri | Thursday 28-05-2026

Follow: jayabherinews

సంపుటి : 02 | సంచిక : 362

పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 362 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889 call me



jayabheripaper@gmail.com

## ప్రధానమంత్రి మోదీని కలిసిన సీఎం విజయ్

- 12 ఏళ్ల తర్వాత మోదీతో భేటీ

**జయభేరి, న్యూఢిల్లీ:**

తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసుకున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. చోళుల కాలం నాటి రాగి శాసనాలకు పోలెండ్ నుంచి భారతదేశానికి రప్పించినందుకు మోదీకి విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక ప్రకటించిన మేకేదాటు డ్యామ్ ప్రాజెక్టు, దిగువ ప్రాంతాలపై దాని ప్రభావాన్ని విజయ్ ప్రధాని దృష్టికి వెళ్లారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ముందుగా రాష్ట్ర గీతం పాడేందుకు అనుమతించాలని కూడా విజ్ఞప్తి చేశారు.



2 లో

## కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం

- మే 28న సిద్ధరామయ్య రాజీనామా!

**జయభేరి, బెంగళూరు, మే 27 :**

కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సీఎం సిద్ధరామయ్య మే 28న తన పదవికి రాజీనామా చేయనున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మే 30న కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం రేసులో డీకే శివకుమార్, పరమేశ్వర ఉన్నారని తెలుస్తోంది.కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు తీవ్రస్థాయికి చేరాయి. కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ కోసం ఢిల్లీ వెళ్లి తిరిగి వచ్చిన సీఎం సిద్ధరామయ్య, నాయకత్వ మార్పు ప్రచారంపై స్పందిస్తూ.. అన్ని విషయాల గురించి రేపు వివరంగా మాట్లాడతానని తెలిపారు.



2 లో



## పింఛన్ దారులకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్

- గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ. 50 కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరు
- రాష్ట్రంలోని 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా మొదటి తారీఖునే జీతాలు
- పోస్టల్ శాఖ ద్వారా అందజేస్తున్న ప్రస్తుత పెన్షన్ పంపిణీ విధానాన్ని మార్చి నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని స్పష్టం

**జయభేరి, హైదరాబాద్ :**

పింఛన్ ల విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పింఛన్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. అలాగే అర్హులకే పింఛన్లు ఇవ్వాలని అన్నారు. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ. 50 కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు అని తేడా లేకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు అందేలా చూడాలని ఈ మేరకు స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు ఒక్కరోజు ఆలస్యమైనా సహించబోమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా మొదటి తారీఖునే జీతాలు చెల్లించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు ప్రతి నెలా సమయానికి జీతాలు అందినట్లే గ్రామ పంచాయతీ సిబ్బందికి కూడా వేతనాలు అందాలని ఈ మేరకు స్పష్టం చేశారు. సొంత ఆదాయంపై గ్రామ పంచాయతీల స్వతంత్రతను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం తొలగించిన నిబంధనను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 70 3 ప్రతిపాదిత సవరణ ప్రకారం గ్రామ పంచాయతీ సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో కాకుండా బ్యాంకు ఖాతాలో జమ చేసే విధంగా సవరణ చేయాలని ఆదేశించారు. అలాగే పెన్షన్ల పంపిణీ విధానంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. పోస్టల్ శాఖ ద్వారా అందజేస్తున్న ప్రస్తుత పెన్షన్ పంపిణీ విధానాన్ని మార్చి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని స్పష్టం చేశారు. పెన్షన్లు అర్హులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, సర్వే డేటా ఆధారంగా పెన్షన్లను క్రమబద్ధీకరించాలని సూచించారు. కొత్త పెన్షన్ల మంజూరు విషయంలో ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.



## పాలనలో అగ్రెసివ్.. ప్రోగ్రెసివ్ గా ముందుకు పోతున్నాం

- పార్టీకి దిశా నిర్దేశం చేసిన టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- జై తెలుగుదేశం అంటూ నినాదాలు ఇచ్చి ప్రసంగం ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**జయభేరి, అమరావతి :**

తెలుగుదేశం పార్టీ రెండు రోజుల మహానాడు బుధవారం ప్రారంభం అయింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. చంద్రబాబు మాట్లాడుతూ వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు తగ్గలేదు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహించుకుంటున్నాం. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహించుకుంటున్నాం. మీటింగ్ మోడల్

...మిగతాది 2 లో



## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కల్లాల్లో తడిసి ముద్దయిన వడ్లు

- అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించి రైతులను మోసపుచ్చుతూ నాటకాలు ఆడుతున్నాయి
- ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**జయభేరి, సిద్దిపేట :**

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులను కలిసి..అధైర్యపడొద్దని, అండగా ఉండి కొట్లాడతామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనకపోవడం వల్లే ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించి రైతులను మోసపుచ్చుతూ నాటకాలు ఆడుతున్నాయి. వడ్లు, మక్కలు, సన్ ఫ్లవర్, శనగలు, జొన్నలు కొనమంటే కాంగ్రెస్ నాయకులు కేంద్రం మీద నెపం నెడుతున్నారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా బీజేపీ వాళ్లు వడ్లు కొనాలని ఇక్కడ ధర్నాలు చేస్తున్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయని ఇక్కడ

...మిగతాది 2 లో



## జూన్ 5 తర్వాతే తెలంగాణకు రుతుపవనాలు

- హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం శ్రీలంక సగం వరకు వచ్చి నిలిచిపోవడంతో ఆలస్యం
- ఎండ తీవ్రత అధికంగా ఉండటం, ప్రజలు వడదెబ్బతో అధిక సంఖ్యలో చనిపోతుండటంతో కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

**జయభేరి, హైదరాబాద్, మే 27 :**

ఈ ఏడాది భారత్‌లో పలు రాష్ట్రాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని కొన్ని రోజుల కిందట ఐఎండీ తెలిపింది. అయితే ఈ ఏడాది వానాకాలం ఆలస్యంగా ప్రారంభం కానుంది. నైరుతి రుతుపవనాలు జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణ రాష్ట్రాన్ని తాకే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. దేశ దక్షిణ ప్రాంతాన్ని మే 25 నాడే తాకుతాయని తొలుత అంచనా వేశారు. కానీ ఎల్‌నినో పరిస్థితుల కారణంగా నైరుతి రుతుపవనాల కదలికల్లో వేగం తగ్గిందని అధికారులు తెలిపారు. హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం శ్రీలంక సగం వరకు వచ్చి నిలిచిపోవడంతో ఆలస్యం కానుంది. సాధారణంగా మే చివరికల్లా తెలంగాణను

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం

దీంతో రాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న ఉత్కంఠ మరింత పెరిగింది.మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. సీఎం మార్పుపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. "తర్వాత మాట్లాడతా. అన్ని విషయాలు రేపు చెబుతా" అంటూ దాటవేశారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీలోనే భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మంత్రి కేహెచ్ మునియప్ప మాట్లాడుతూ.. సిద్ధరామయ్య ఒక ప్రజా నాయకుడని, రేపు సీఎం ఇచ్చే అల్పాహార విందు తర్వాత నాయకత్వ అంశంపై స్పష్టత వస్తుందని అన్నారు. అయితే, ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ మాత్రం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్న తన డిమాండ్‌కు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. అయితే, సిద్ధరామయ్య గురువారం గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు తనకు సమాచారం ఉందని మరో ఎమ్మెల్యే హెచ్‌డీ తమ్మయ్య చెప్పడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది.ఈ పరిణామాలపై ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అధిష్ఠానమే అంగీకరించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఆరోపించారు. సిద్ధరామయ్య గురువారం లేదా శుక్రవారం రాజీనామా చేయవచ్చని, ఆయన హయాంలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. అయితే, కర్ణాటక రాజకీయాల్లో ఇంతటి ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## ప్రధానమంత్రి మోదీని కలిసిన సీఎం విజయ్

అనంతరం విజయ్ నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. గతంలో 12 ఏళ్లక్రితం మోదీని విజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కానీ, ఈసారి విజయ్ సీఎం హోదాలో ప్రధానిని కలవడం విశేషం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్‌విజయ్ ఫోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

## ముందుకు పోతున్నాం

మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదు. అన్ని చర్చించుకుందాం, కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించింది. విజన్ పాలిటిక్స్ కు రూపం టీడీపీ, తెలుగు జాతి పుట్టుక. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసం, ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా అని అన్నారు. నాటికి నేటికి తెలుగుదేశం పార్టీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యల కోసం టీడీపీ పోరాటం చేస్తూనే ఉంది. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదు. నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగు దేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా జై చంద్ర బాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేష్ యువగళాన్ని అడ్డుకున్నారు. నేతల్ని అరెస్టు చేశారు. బాధితుల్నే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం నిలిచింది. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్ గా ప్రోగ్రెసివ్ గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత కోసం, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుందని అన్నారు.

## తెలంగాణకు రుతుపవనాలు

తాకాల్సిన రుతుపవనాలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో జూన్ 5 నుంచి 10వ తేదీ మధ్య వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ కారణాలతో ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువ నమోదయ్యే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లోనూ వర్షాలపై ప్రభావం పడుతుందని తెలుస్తోంది. తెలంగాణలో భానుడి భగభగలు ఇలాగే కొనసాగుతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండ తీవ్రత అధికంగా ఉండటం, ప్రజలు వడదెబ్బతో అధిక సంఖ్యలో చనిపోతుండటంతో కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్' జారీ చేయగా, అక్కడ 45 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో వడగాలులు వీస్తున్నందున ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఎన్నో కుటుంబాలలో ఎండ తీవ్రత, వడగాలులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అదే సమయంలో ద్రోణి కారణంగా కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారింది. ఏపీలో సోమవారం ఒక్క రోజే 18 మంది చనిపోగా, తెలంగాణలో 54 మంది వడదెబ్బ, ఎండ తీవ్రత కారణంగా చనిపోయారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 46 డిగ్రీల పైన, మరో 6 జిల్లాల్లో 45.2 నుంచి 45.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 16 జిల్లాల్లోని 145 మండలాల్లో తీవ్ర వడగాలులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 19 మండలాలు, మంచిర్యాలలో 17 మండలాల్లో, సూర్యాపేటలో 14, ఖమ్మంలో 13 మండలాలతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలు ప్రజలు ఎండ వేడికి తట్టుకోలేకపోతున్నారు. ఏపీలోని కృష్ణా జిల్లాలోని కంకిపాడు, పెనమలూరు ప్రాంతాలలో గరిష్ఠంగా 48.1 డిగ్రీల రికార్డు స్థాయి ఉష్ణోగ్రత నమోదు కాగా, బాపట్ల జిల్లా కూచినపూడిలో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. మొత్తం 14 జిల్లాల పరిధిలో ఉన్న 115 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మార్కును దాటడం ఎండ తీవ్రతను తెలుపుతుంది. ఈ కోరలు చాచిన ఎండల వడదెబ్బకు తాళలేక వేర్వేరు ప్రాంతాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. మే నెలాఖరు వరకు ఎండల తీవ్రత ఇలాగే ఉంటుందని, ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచిస్తున్నారు.

## తడిసి ముద్దయిన వడ్లు

అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లు రోడ్డెక్కుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ లెవీ కోటాను,ఎరువుల కోటాను రాష్ట్రానికి సకాలంలో ఇవ్వకుండా బీజేపీ మోసం చేస్తుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రైతులను గాలికి వదిలేసి ఇద్దరూ కలిసి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎరువులకు, వడ్ల కొనుగోళ్లకు ఏనాడూ ఇబ్బంది రాలేదు. ఆనాడు కేసీఆర్ కాళేశ్వరం జలాలతో బంగారం లాంటి పంటలు పండిస్తే.. కొనేవాడు లేక ఆ పంట అమ్ముకోవడం రైతులకు కష్టమైపోయింది. సాధారణంగా రోహిణీ కార్తె నాటికి వడ్ల కొనుగోళ్లు పూర్తవుతాయి. కానీ ఈ ప్రభుత్వం ఆన్ లైన్ ట్యాగింగ్, కొత్త రూల్స్ పేరుతో నెల రోజులు కాలయాపన చేయడం వల్లే నేడు ఈ దుస్థితి దాపరించింది. ప్రభుత్వానికి రైతులు ముఖ్యమా ఇసుక మీద వచ్చే ఆదాయం ముఖ్యమా తేల్చుకోవాలి.

# పొంచి ఉన్న నీటి ముప్పు



ఏ జీవికైనా సరే పీల్చేగాలి తర్వాత తాగే నీరు అత్యంత ముఖ్యం. అందువల్లే నీరు ఉన్నచోటే ఈ భూమండలం మీద సంస్కృతులు ఏర్పడ్డాయి. నగరాలు నిర్మాణమయ్యాయి. జీవజాతులు అభివృద్ధి చెందాయి. నీరు లేని చోట ఇప్పటికీ నిర్మానుష్యమైన వాతావరణం కనిపిస్తూ ఉంటుంది. అందువల్లే జలాన్ని జగతికి బలం అని పిలుస్తుంటారు ఈ భూమండలంలో సముద్రాలు ఎక్కువగా ఉంటాయి. చాలా తక్కువ శాతం లో తాగునీటి వనరులు అందుబాటులో ఉంటాయి. తాగునీటిని సక్రమంగా వినియోగించుకుంటే ఇబ్బందులు ఉండవు. అలా కాకుండా ఇష్టానుసారంగా వాడితే ఇబ్బందులు ఎదురవుతుంటాయి. నీటిని విచ్చలవిడిగా వాడటం.. జల వనరులను పరిరక్షించుకోకపోవడంతో ఈ ప్రపంచంలో చాలామంది తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నారు. పైగా అభివృద్ధి పేరుతో అడవులను నాశనం చేయడంవల్ల వర్షాలు అంతగా కురవడం లేదు. పైగా కాంక్రీట్ జంగిల్ పెరిగిపోవడంతో భూమిలోకి నీరు ఇంకడం పూర్తిగా తగ్గిపోతుంది. అందువల్లే నీటి కొరత తీవ్రంగా ఉంటున్నది.మనదేశంలోకూడా నీటి కొరతతో ఇబ్బంది పడే రాష్ట్రాలు చాలానే ఉన్నాయి. ఆమధ్య మహారాష్ట్రలోని లాతూర్ ప్రాంతానికి ప్రత్యేక రైలు భోగిలలో నీటిని తరలించారు. సైనికుల పహార మధ్య నీటిని సరఫరా చేశారు. దీనినిబట్టి నీటి కొరత ఏర్పడితే జన జీవనం ఏ స్థాయిలో అవస్థ పడుతుందో ఇది కళ్లకు కట్టింది. ఇప్పుడు ఇటువంటి కష్టాలను మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్నారు. మధ్యప్రదేశ్ పూర్తిగా అటవీ రాష్ట్రం.

ఇక్కడ చాలా గ్రామాలు దూరం గా ఉంటాయి. ఈ గ్రామాలలో ప్రస్తుతం తాగునీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయి.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని కార్గోనే జిల్లాలోని భగవాన్య గ్రామపంచాయతీ పరిధిలోని సర్బాద్ అనే గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో అక్కడ తాగునీటి కోసం ప్రజలు నరకం చూస్తున్నారు. సర్బాద్ గ్రామంలో తాగునీటి కోసం బాలికలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో వారు నీటిని సేకరిస్తున్నారు. బావిలో కనీసం తాడు కూడా లేదు. గుడ్డలను తాడుగా మార్చుకొని.. ఆ బాలికలు బావిలో నీటిని తీసుకొని పైకి ఎక్కుతున్నారు. ఏ మాత్రం పట్టు తప్పినా సరే బాలికలు గాయపడడం ఖాయం. రాజస్థాన్‌లోని పెద్ద నగరాల్లో ఒకటైన జైసల్మేర్ ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. గత పది రోజులుగా నగరంలో నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోల్డెన్ సిటీగా పేరున్న జైసల్మేర్.. ఇప్పుడు నీటి కొరతతో సతమతమవుతోంది. జైసల్మేర్ ఎడారి ప్రాంతం. ఒక పక్క ఎండలు మండిపోతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో నీటి కొరత అంటే అక్కడి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.నల్లాల నుంచి నీటి సరఫరా ఆగిపోయి 10 రోజులవుతోంది. దీంతో ట్యాంకర్ల ద్వారా స్థానికులకు నీళ్లు సరఫరా చేస్తున్నారు. మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నాలుగైదు రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

> **ప్రస్తుతం గ్రేటర్ లో1.30 కోట్ల జనాభాకు రోజుకు 813.28 ఎంజీడీల డిమాండ్ ఉండగా, ప్రస్తుతం వాటర్బోర్డు 560 ఎంజీడీలు మాత్రమే సరఫరా చేయగలుగుతోంది. ఈ లెక్కన లోటు 253.28 ఎంజీడీలుగా ఉంది. అయితే, 2027 ఆఖరు నాటికి సిటీలో జనాభా1.57 కోట్లకు చేరుకుంటుందని, అప్పుడు నీటి డిమాండ్ 835 ఎంజీడీలు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. అప్పటి వరకు గోదావరి 2, 3 దశలు పూర్తయితే 869 ఎంజీడీలు సమకూరుతుందని, ఇంకా 34 ఎంజీడీల మిగులు ఉంటుందంటున్నారు. 2030 నాటికి జనాభా 1.60 కోట్లకు చేరితే నీటి డిమాండ్867.28 ఎంజీడీలకు చేరుకుంటుందని, అప్పటికీ సరఫరా సామర్థ్యం 869 ఎంజీడీలు ఉంటుందన్నారు.**

ఈ విషయంలో అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. పది రోజులుగా నీళ్లు రావడం లేదని అధికారులకు చెప్పినా, రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. నీటి కొరతపై అధికారులు స్పందిస్తూ స్థానిక కాలువకు సంబంధించిన నిర్వహణ పనుల వల్ల ప్రజలకు నీటి సరఫరాలో అవాంతరం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం గ్రేటర్ లో 1.30 కోట్ల జనాభాకు రోజుకు 813.28 ఎంజీడీల డిమాండ్ ఉండగా, ప్రస్తుతం వాటర్బోర్డు 560 ఎంజీడీలు మాత్రమే సరఫరా చేయగలుగుతోంది. ఈ లెక్కన లోటు 253.28 ఎంజీడీలుగా ఉంది. అయితే, 2027 ఆఖరు నాటికి సిటీలో జనాభా1.57 కోట్లకు చేరుకుంటుందని, అప్పుడు నీటి డిమాండ్ 835 ఎంజీడీలు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. అప్పటి వరకు గోదావరి 2, 3 దశలు పూర్తయితే 869 ఎంజీడీలు సమకూరుతుందని, ఇంకా 34 ఎంజీడీల మిగులు ఉంటుందంటున్నారు. 2030 నాటికి జనాభా 1.60 కోట్లకు చేరితే నీటి డిమాండ్867.28 ఎంజీడీలకు చేరుకుంటుందని, అప్పటికీ సరఫరా సామర్థ్యం 869 ఎంజీడీలు ఉంటుందన్నారు. అయినా,1.72 ఎంజీడీల మిగులు ఉంటుందన్నారు. ఇక 2035 నాటికి జనాభా 1.73 కోట్లు.. డిమాండ్ 921.05 ఎంజీడీలు ఉంటుందని, సరఫరా సామర్థ్యం 869 ఎంజీడీలు కొనసాగుతుందని, అప్పుడు మాత్రమే 52.05 ఎంజీడీల కొరత ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు. 2050 నాటికి నగర జనాభా 2.08 కోట్లకు చేరుతుందని భావిస్తుండగా నీటి డిమాండ్రోజుకు 1,114.02 ఎంజీడీలు ఉంటుందని అంచనా వేశారు. అప్పుడు సరఫరా చేసే సామర్థ్యం మైనస్ 71 ఎంజీడీలకు పడిపోతుందని భావిస్తున్నారు.

అప్పటి వరకూ ఇప్పుడు అనుకున్న అన్ని ప్రాజెక్టులు పూర్తయినా నీటి కొరత ఉంటుందని, అందుకని కొత్త వనరుల కోసం ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందని అధికారులుచెబుతున్నారు. నగరం దక్కన్‌ఏరియా కావడం వల్ల నీటి వనరులు తక్కువగానే ఉన్నాయి. మన దగ్గర హిమాయత్సాగర్, ఉస్మాన్సాగర్ మాత్రమే ఉన్నాయి. సంగారెడ్డిలో సింగూరు, మంజీరా, నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్, పెద్దపల్లి జిల్లాలో ఎల్లంపల్లి ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుంచి నగరానికి పైప్లైన్ ద్వారా నీటిని తరలిస్తున్నారు. 2050 నాటికి ఊహించిన దానికన్నా జనాభా విస్ఫోటనం ఉంటే నీటి కొరతతో ఇబ్బంది తప్పకపోవచ్చని భావిస్తున్నారు. అందుకే కొత్త ప్రాజెక్టులు ఏం చేపట్టాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు. అలాగే, నీటి పొదుపుపై ప్రచారం నిర్వహించాలని భావిస్తున్నారు.




- ఇంధన ధరల పెంపుతో దేశవ్యాప్తంగా రవాణా ఖర్చులు
- మరోవైపు ఏమాత్రం తగ్గని బ్యాంక్ ఈఎంఐల భారం

**జయభేరి, హైదరాబాద్, మే 27 :**

సామాన్యుడి జేబుకు మళ్లీ చిల్లులు పడబోతున్నాయి. ఇంధన ధరల పెంపు కేవలం వాహనదారులకే పరిమితం అనుకుంటే పొరపాటే.. దీని ప్రభావం ప్రతి సామాన్యుడి వంటింటి బడ్జెట్పై తీవ్రంగా పడనుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవల పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణంమళ్లీ పడగ విప్పనుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాబోయే రోజుల్లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5 శాతం మార్కును తాకే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ ప్రతికూల పరిణామాల నేపథ్యంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల తగ్గింపు విషయంలో వెనక్కి తగ్గే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంధన ధరల పెంపుతో దేశవ్యాప్తంగా రవాణా ఖర్చులు విపరీతంగా పెరుగుతాయి. దేశంలో సరుకు రవాణా వ్యవస్థ అంతా దాదాపుగా డీజిల్తో నడిచే భారీ ట్రక్కుల పైనే ఆధారపడి ఉంది. డీజిల్ రేటు పెరిగితే.. కూరగాయలు, పాలు, కిరాణా సరుకుల నుంచి ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల వరకు ప్రతి వస్తువు రవాణా భారం అమాంతం పెరుగుతుంది. ఈ అదనపు వ్యయాన్ని కంపెనీలు తమ లాభాల్లోంచి భరించవు, అంతిమంగా వినియోగదారుడి (సామాన్యుడి) పైనే మోపుతాయి. ఈ చైన్ రియాక్షన్ కారణంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయని, తద్వారా ద్రవ్యోల్బణం మళ్లీ 5 శాతం వైపు పరుగులు తీస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదే సమయంలో గృహ, వాహన రుణాలు తీసుకున్న సామాన్యులకు, మధ్యతరగతి వర్గాలకు ఆర్బీఐ చేదువార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తే ఆర్బీఐ రెపో రేటు తగ్గిస్తుందని, తద్వారా తమ ఈఎంఐభారం తగ్గుతుందని ఎంతోకాలంగా ఆశగా ఎదురుచూస్తున్నవారికి నిరాశే ఎదురుకానుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రాథమిక లక్ష్యం ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడమే. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతం వద్ద స్థిరంగా ఉంచాలని ఆర్బీఐ టార్గెట్ పెట్టుకుంది. కానీ ఇప్పుడు ఇంధన ధరల సెగతో అది 5 శాతానికి చేరువవుతుండటంతో, ఆర్బీఐ తన విధాన నిర్ణయాల్లో మరింత ఆచితూచి వ్యవహరించనుంది. త్వరలో జరగబోయే ద్రవ్య పరపతి విధాన కమిటీసమావేశంలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ఆర్థికవేత్తలు అంటున్నారు. ఒకవైపు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు.. దానికి తోడు ఆకాశాన్నంటుతున్న కూరగాయలు, కిరాణా సరుకుల ఖర్చులు.. మరోవైపు ఏమాత్రం తగ్గని బ్యాంక్ ఈఎంఐల భారం. వెరసి ప్రస్తుత ఈ ఆర్థిక పరిణామాలు రాబోయే త్రైమాసికంలో సామాన్యుడిని ఆర్థికంగా మరింత ఉక్కిరిబిక్కిరి చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

## తల్లి, కొడుకు ఆత్మహత్య

**అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని కనకదుర్గ కాలనీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.తండ్రి మరణాన్ని తట్టుకోలేక కొడుకు ఉరేసుకుని ఆత్మహత్యకి పాల్పడగా కొడుకు శవాన్ని చూసి తట్టుకోలేక తల్లి అక్కడే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న హృదయ విదారక ఘటన అందరిని కలిచివేసింది.**



**జయభేరి, రంగారెడ్డి :**

కనకదుర్గ కాలనీకి చెందిన కళావతి, ఆమె కుమారుడు శివ నివాసముంటున్నారు.గత ఆరు నెలల క్రితం కళావతి భర్త హఠాన్మరణం చెందడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. కుటుంబ పెద్దను కోల్పోయిన నాటి నుండి తల్లి, కొడుకు ఇద్దరూ తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నారు. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి చెందిన కుమారుడు శివ, ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కండ్ల ముందే కొడుకు శవమై వేలాడటం చూసి తట్టుకోలేకపోయిన తల్లి కళావతి, తీవ్ర మనస్తాపంతో అదే చీరతో పక్కనే ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది.ఒకే ఇంట్లో తల్లి, కొడుకు ఇద్దరూ శవాలుగా మారిన విషయం తెలుసుకున్న కాలనీవాసులు కన్నీరుమున్నీరవుతున్నారు. సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.ఆరు నెలల వ్యవధిలోనే ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందడంతో కనకదుర్గ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# రైతులపై అన్యాయం తక్షణమే ఆపాలి

- ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- రైతుల నుండి క్వింటాకు రూ.50 వసూలుపై తీవ్ర ఆగ్రహం
- బస్తాకు 2 కిలోలు + రైస్ మిల్లు వద్ద 2 కిలోల కోతపై ఆందోళన
- రైతులకు భారీ నష్టం కలిగిస్తున్న అక్రమ కోతలు
- 50 రోజులుగా వరి కోసి దాన్యం కల్లాల వద్ద పోసి ఎదురుచూస్తున్నారు
- కొంతమంది రైతులు ఏమి చేయలేక దళారులకు 1500 రూపాయలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది



**జయభేరి, ఘట్కేసర్ :**

మున్సిపల్ కార్పొరేషన్ ఏదులాబాద్ డివిజన్ పరిధిలోని వద్ద కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు కేంద్రంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. వర్షాకాలం కారణంగా ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యం వర్షానికి తడిసి ముద్ద అవుతుండటం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ధాన్యాన్ని తరలించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు రైతుల నుండి క్వింటాకు రూ.50 వరకు అన్యాయంగా వసూలు చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. అంతే కాకుండా 40 కిలోల బస్తాకు ఇక్కడ 2 కిలోలు, రైస్ మిల్లు వద్ద మరో 2 కిలోలు కోత విధించడం రైతుకు భారీ నష్టం కలిగించే దుర్మార్గపు చర్య అని ఆయన మండిపడ్డారు. ఇలాంటి అక్రమ కోతలు రైతుల జీవనాధారంపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని, ప్రభుత్వం వెంటనే దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు న్యాయం జరగకపోవడం అత్యంత బాధాకరమని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత తీసుకురావాలని ఆయన కోరారు. ఇప్పటికీ రైతులు 50 రోజులుగా వరికొసి ధాన్యం కలాల వద్ద పొసి ఎదురుచూస్తున్నారు కానీ కొంతమంది రైతులు ఏమి చేయలేక దళారులకు 1500 రూపాయల కూడా అమ్ముకుంటున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం వెంటనే తరలించి చెల్లింపులు వేగంగా చేయాలని అధికారులను హెచ్చరించారు. రైతు సంక్షేమం మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కప్పర్గల కరుణాకర్, మాజీ సర్పంచ్ బట్టే శంకర్, సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ధర్మారెడ్డి, బిజెపి ఘట్కేసర్ మండల్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, సంకు మల్లేష్, గట్టుపల్లి మల్లేష్ ముదిరాజ్, పూస వెంకటేష్, ఎర్రోళ్ల మురళి, తోటకూరి శ్రీను, బద్దం నాగరాజు, గట్టుపల్లి అనిల్, మహేష్, సాల్వేర్ పాండు, గట్టుపల్లి రవి, సాయి తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజానాయకుడిగా ఎదిగాలి

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించాలి
- అడ్డగూడూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి

**జయభేరి, అడ్డగూడూర్ :**

ప్రజా సమస్యలపై పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలి అని అడ్డగూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. యూత్ కాంగ్రెస్ స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజానాయకుడిగా ఎదిగారని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామస్థాయి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో చురుకుగా వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని బైరెడ్డి సందీప్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై ధైర్యంగా గళమెత్తిన నాయకుడిగా చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ యువతకు చేరువైన నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమిస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందనిఅన్నారు.

## మీ సురక్ష మా బాధ్యత



**జయభేరి, హయత్ నగర్ :**

మీ సురక్ష మా బాధ్యత కార్యక్రమంలో భాగంగా దత్తాత్రేయ నగర్ కాలనీ, హయత్ నగర్ నందు ACP వనస్థలిపురం, SHO హయత్ నగర్, హయత్ నగర్ పోలీస్ సిబ్బంది కలిసి దత్తాత్రేయ నగర్ కాలనీ వాసులకు కార్యక్రమం గురించి అవగాహన కల్పించడం జరిగింది. వర్కర్లకు గురించి వారి యొక్క పూర్తి వివరాలు గూగుల్ లింక్ నందు అప్లోడ్ చేయవలసిందిగా కోరనైనది.

## ఉప్పల్ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరు

- పరమేశ్వర్ రెడ్డి కృషి, ఫాలోఅప్‌తో ప్రారంభమైన అభివృద్ధి పనులు – ఇర్షాద్ ఖాన్



**జయభేరి, ఉప్పల్ :**

బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉప్పల్ మున్సిపల్ ఇండోర్, అవుట్ డోర్ స్టేడియంలలో ఉన్న సమస్యలను ప్రజల తరఫున ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ప్రజలు, యువత మరియు క్రీడాకారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి స్టేడియం అభివృద్ధి కోసం కృషి చేయగా, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం అభివృద్ధి పనుల కోసం రూ.80 లక్షలకు పైగా నిధులను మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని ఇర్షాద్ ఖాన్ తెలిపారు. ప్రస్తుతం పనులు వేగంగా ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ రాధికా గుప్తా మేడమ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని, ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడని ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) కొనియాడారు. "ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను పరిష్కరించడం మా బాధ్యత. ప్రజల అభివృద్ధి, యువత భవిష్యత్తు, క్రీడాకారుల సౌకర్యాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం" అని ఇర్షాద్ ఖాన్ పేర్కొన్నారు. స్టేడియం అభివృద్ధి పనులు పూర్తయ్యాక యువత, క్రీడాకారులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూపాయి పతనంతో విదేశీ విద్యార్థుల బతుకు భారం

- కప్పాటి పాండురంగా రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**



ఒక పూట భోజనం.. కిలోమీటర్ల నడక.. విదేశాలలో భారతీయ విద్యార్థుల దీనావస్థ పట్ల పాండురంగా రెడ్డి ఆవేదన. డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి విలువ నానాటికీ క్షీణించడం కేవలం చమురు దిగుమతులు, స్టాక్ మార్కెట్లు, దేశ వాణిజ్య లోటుకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, ఇదివిదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్న లక్షలాది మంది భారతీయ విద్యార్థుల జీవితాలను చీకట్లోకి నెడుతోందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ గడ్డపై చదువుకుని, కుటుంబాలకు అండగా నిలవాలని ఎన్నో ఆశలతో వెళ్లిన సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల పరిస్థితి నేడు చదువు కంటే.. 'రోజు ఎలా గడవాలి? మనుగడ ఎలా సాగించాలి?' అనే దైన్య స్థితికి చేరుకోవడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, రూపాయి బలహీనపడటంతో విదేశాల్లో జీవన వ్యయం (Cost of Living) భరించలేనంతగా పెరిగిపోయిందన్నారు. భారతదేశం నుండి తల్లిదండ్రులు పంపే డబ్బు అక్కడి కనీస అవసరాలకు కూడా ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత సంపన్న కుటుంబాల పిల్లలు మినహా, మిగిలిన సాధారణ విద్యార్థులంతా రోజువారీ బడ్జెట్ కోసం తీవ్రంగా పోరాడాల్సి వస్తోందని ఆయన వివరించారు.

**విద్యార్థుల దీన స్థితిని వివరిస్తూ ఆయన కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు:**

ఒక పూట భోజనంతోనే సరి: ఖర్చులు తగ్గించుకోవడానికి విద్యార్థులు రోజుకు ఒక పూట మాత్రమే తింటూ, కొన్నిసార్లు అసలు భోజనాన్ని కూడా మానేస్తూ లంకణాలు ఉంటున్నారు. బస్సు, సబ్‌వే ఛార్జీలు కూడా భరించలేని స్థితిలో, నిత్యం కిలోమీటర్ల కొద్దీ కాలినడకన ప్రయాణిస్తూ విద్యార్థులు శారీరకంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. కేవలం మనుగడ కోసం అధికారిక పార్ట్‌టైమ్ షిఫ్ట్‌లతో పాటు డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్‌లు తుడవడం వంటి ఎంతో కష్టతరమైన పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆకలితో అలమటిస్తూ, కేవలం బతుకుదెరువు కోసమే నిరంతరం పోరాడుతున్న విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టడం సాధ్యం కాదన్నారు. ఈ మానసిక, శారీరక ఒత్తిడి వారి ఆరోగ్యాన్ని క్షీణింపజేయడమే కాకుండా.. వారి విద్యా నైపుణ్యాలను, గ్రేడ్‌లను కూడా దారుణంగా దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ గర్వకారణంగా ఎదగాల్సిన యువత, విదేశాల్లో కనీస అవసరాల కోసం అల్లాడిపోవడం దేశానికే నష్టమని హెచ్చరించారు. డాలర్‌తో రూపాయి పతనాన్ని కేవలం ఆర్థిక గణాంకాల కోణంలోనే చూడకుండా, దీని వెనుక ఉన్న మానవీయ కోణాన్ని, విద్యార్థుల దీన పరిస్థితులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యారంగ నిపుణులు తక్షణమే స్పందించి ఈ సంక్షోభంపై దృష్టి సారించాలని, విదేశాల్లోని భారతీయ విద్యార్థులకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు లేదా ప్రత్యేక స్కాలర్‌షిప్ మార్గాలను పరిశీలించి ఆదుకోవాలని కప్పాటి పాండురంగా రెడ్డి ఈ ప్రకటన ద్వారా ప్రభుత్వాలను కోరారు.

## ఆదర్శమూర్తి ఎన్టీఆర్

- ఎమ్మెల్యే ఆరికెపూడి

**జయభేరి, హైదరాబాద్ :**



ఎన్టీఆర్ ఆశయాలు, విలువలే తన రాజకీయ ప్రస్థానానికి దిక్సూచి అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ.. రాజకీయాల్లో తనకు ఓనమాలు నేర్పిన ఆదర్శమూర్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే తాను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఎదిగి, శేరిలింగంపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.




## ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**జయభేరి, హైదరాబాద్:**

నగరంలోని పలు ఆర్టీవో కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. మేడ్చల్ ఆర్టీవో కార్యాలయం, నాగోల్ ఆర్టీవో కార్యాలయాలతో పాటు కొండాపూర్ ఆర్టీవో కార్యాలయంలో కూడా తనిఖీలు కొనసాగుతున్నాయి. సుమారు 8 మంది అధికారులతో కూడిన బృందాలు ఏకకాలంలో కార్యాలయాలను తనిఖీ చేస్తున్నాయి. ఆర్టీవో కార్యాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిపై అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. పెండింగ్ ఫైళ్లు, వాహనాల రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ ప్రక్రియపై అధికారులు ఆరా తీస్తున్నారు. అలాగే ఆర్టీఏ ఏజెంట్లు, డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులను కూడా విచారిస్తున్నారు. ఏజెంట్ల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇతర రిజిస్ట్రేషన్ పనులు అక్రమంగా జరుగుతున్నాయనే సమాచారంతో ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

## భారీగా ఎమ్మార్వోల బదిలీ




**జయభేరి, హైదరాబాద్, మే 27:**

రాష్ట్రంలో భారీగా తహసీల్దార్లు (ఎమ్మార్వోలు) బదిలీ అయ్యారు. 12 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు జరిగాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆయన స్పష్టం చేశారు. నిర్మల్‌కి చెందిన ఏ. మోతీరాంను మంచిర్యాల డీఆర్వోగా పోస్టింగ్ ఇచ్చారు. కరీంనగర్‌కి చెందిన బి. రాజేశ్వరికి పెద్దపల్లి డీఆర్వో బాధ్యతలు అప్పగించారు. పెద్దపల్లికి చెందిన కె.వై.ప్రసాద్‌ను జగిత్యాల డీఆర్వోగా నియమించారు. వనపర్తికి చెందిన ఆర్. పాండును నాగర్‌కర్నూల్ డీఆర్వోగా బదిలీ చేశారు. ఖమ్మంకి చెందిన వి. రవి కుమార్‌ను ములుగు డీఆర్వోగా పోస్టింగ్ ఇచ్చారు. మేడ్చల్‌మల్కాజిగిరి జె.స్వామికి కరీంనగర్ డీఆర్వోగా బాధ్యతలు అప్పగించారు. నాగర్‌కర్నూల్‌కి చెందిన ఎ. పాండుకు కామారెడ్డి డీఆర్వోగా పోస్టింగ్ ఇచ్చారు. జనగాంకి చెందిన సీహెచ్ శ్రీకాంత్‌కు మహబూబ్‌నగర్ స్పెషల్ కలెక్టర్ పీఏగా నియామించారు. సూర్యాపేటకి చెందిన ఎం. సుదర్శన్ రెడ్డికి సిద్ధిపేట ఎస్‌డీసీ(ఎల్‌ఏ)గా బాధ్యతలు అప్పగించారు. ఖమ్మం ఎం. రామదేవికి నల్గొండ ఎస్‌డీసీ(ఎల్‌ఏ) పోస్టింగ్ పెద్దపల్లి జి. కుమారస్వామికి సిరిసిల్ల ఎస్‌డీసీ(ఎల్‌ఏ) బాధ్యతలు కరీంనగర్ ఎన్. వెంకట్ రెడ్డికి కరీంనగర్ ఎస్‌డీసీ(ఎల్‌ఏ)గా నియామకం.

## శరవేగంగా కొనసాగుతున్న కోహెడ మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమ పనులు



**జయభేరి, కోహెడ :**

జూన్ 3వ తేదీన సిఎం రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం, అధికారులు కోహెడ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నూతన సమీకృత మార్కెట్ వస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ CH,భాస్కర చారి, సభ్యులు గణేష్‌నాయక్, మధుసూదన్ రావు, అంజయ్య, నవరాజ్, రఘుపతి రెడ్డి, నర్సింహ, లక్ష్మి, వెంకటేశ్వర్లు గుప్తా, మార్కెట్ కార్యదర్శి L శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యేకి వినతిపత్రం



**జయభేరి, ఉప్పల్ :**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు వారి కార్యవర్గ సభ్యులతో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని వారి నివాసంలో కలిసి మర్యాదపూర్వకంగా వారికి శాలువాతో సత్కరించి కళ్యాణ్పురి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించాల్సిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో 80 శాతం పనులు పూర్తి చేశామని మిగిలిన 20 శాతం పనులు కమ్యూనిటీ హాల్స్ సీబరేజ్ పైప్ లైన్లు ఉన్నాయని కళ్యాణ్పురి వెల్ఫేర్ అసోసియేషన్ వారి అభ్యర్థన వీలైనంత తొందరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు వెచ్చించి వీలైనంత తొందరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామరాజు వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వికాస్ జనరల్ సెక్రెటరీ, గణేషన్ ఏఎస్ఎన్ మూర్తి ప్రకాష్ రావు అశ్వద్ధామత్ అబ్దుల్లా మొదలగు వారు పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, ఉప్పల్ :

అర్హులైన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ, సమాచార, ప్రజాసంబంధాల శాఖ కమిషనర్ ముకుంద్ రెడ్డి ఐఏఎస్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి నగర ప్రాంతాల వరకు పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు అందించడం ద్వారా వారికి ప్రభుత్వ గుర్తింపు, భద్రత, సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు. అర్హులైన ప్రతి పాత్రికేయుడికి అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు BRS పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , జర్నలిస్ట్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫాబెట్జ్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



జయభేరి, కాప్రా :

జమ్మిగడ్డ GR రెడ్డి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్ నీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రీస్కూల్ విద్యేనని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలు, ప్లే వే పద్ధతిలో బోధన, అనుభవజ్ఞులైన టీచర్లతో పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం అభినందనీయమన్నారు. ప్లేగ్రూప్, నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులతో పాటు డే కేర్ సౌకర్యాలు అందుబాటులో ఉండటం తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. చిన్నారుల సృజనాత్మకత, మానసిక వికాసానికి ఇలాంటి విద్యాసంస్థలు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య పార్టీ జెండా ఆవిష్కరణ



జయభేరి, దేవరకొండ :

ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మహానాడు వేదికగా ప్రతి సంవత్సరం మే 27, 28, 29 తేదీలలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎప్పటిలాగే ఈసారి కూడా జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడానికి కొన్ని కారణాల దృష్ట్యా ఘనంగా నిర్వహించలేక వర్చువల్ కార్యక్రమాల ద్వారా నిర్వహించుకుంటున్నామని, దానిలో భాగంగా బుధవారం దేవరకొండ లో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పార్టీ సంబరాలు నిర్వహించుకోవడం జరిగిందని, ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.నందమూరి తారరామారావు తెలుగుదేశం పార్టీని ఏ ఆశయంతో స్థాపించారో, ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రస్తుత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీని తెలుగు ప్రజలే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విధంగా నడిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

జయభేరి, రుద్రవరం :

వేసవిలో మూగజీవాల దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఉపాధి ఏపీవో గౌరీ బాయ్ తెలిపారు. మండలంలోని పేరూరు, రుద్రవరం, నాగులవరం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో నిర్మించిన నీటితొట్లలో నీరు నింపారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ వేసవిలో పశువులు మూగజీవాల దాహార్తి తీర్చేందుకు మండలంలోని ఆయా గ్రామాలలో 17 నీటి తొట్లు నిర్మించడం జరిగిందని, వేసవి దృష్ట్యా వాటిలో ఉపాధి సిబ్బంది నీరు నింపడం జరిగిందన్నారు. దీంతో వేసవిలో పశువులు మూగజీవాల దాహార్తి తీర్చుకోవడం జరుగుతుందని ఏపీవో తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాలలోని రైతులు గ్రామస్తులు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

# ప్రతి ఇంటికి నాణ్యమైన హై-స్పీడ్ ఇంటర్నెట్

- అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలు



జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం హైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీని అందించే లక్ష్యంగా అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ సజావుగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని కీలక అంశాలను కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించి సాధ్యమైనంత తొందరగా ఒప్పందాన్ని కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధులను సత్వరం విడుదల చేయడం వంటి అంశాలను ముఖ్యమంత్రి చర్చించారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద తెలంగాణలో టీఫైబర్ ప్రాజెక్టు అమలుపై ముఖ్యమంత్రి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో చర్చించారు. మండలం నుండి గ్రామ పంచాయతీ రింగ్ నెట్‌వర్క్ వ్యవస్థలను డిజిటల్ భారత్ నిధి కి బదిలీ చేయడంపై స్పష్టమైన విధానం ఉండాలని కేంద్ర మంత్రిని కోరారు. వీటిపై సింధియా సానుకూలంగా స్పందించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి నాణ్యమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే తెలంగాణ దార్శనికతపై ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించారు. తెలంగాణ ఆశిస్తున్న లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

ABP లో భాగంగా తెలంగాణ ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ SPV ఏర్పాటు చేసి దాని ద్వారా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం, తద్వారా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా విస్తృతమైన హైస్పీడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుకోవడానికి వీలుంటుంది.

రాష్ట్రంలో ఏకీకృత డిజిటల్ విధానం వల్ల టీ ఫైబర్ ఆఫిసియల్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ ప్రతి గ్రామ పంచాయతీని అనుసంధానిస్తూ రింగ్ ఆర్కిటెక్చర్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించారు. రింగ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఒక మార్గంలో నెట్‌వర్క్ అంతరాయం ఏర్పడినా, ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సేవలు నిరంతరం కొనసాగుతాయి. తద్వారా గ్రామీణ తెలంగాణకు అంతరాయం లేకుండా హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో, నెట్‌వర్క్ దెబ్బతిన్న ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పునరుద్ధరిస్తారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద గ్రామాలను అనుసంధానిస్తూనే, భవిష్యత్తు అవసరాలకు సరిపడే ఫైబర్ నెట్ వర్క్ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్రంలోని హైస్పీడ్ నెట్‌వర్క్ అందుతున్న ఇతర ప్రాంతాలకు సమంగా సేవలు అందించవచ్చు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో CS కె. రామకృష్ణా రావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ డి. అనుదీప్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో మోసం.. కాంగ్రెస్ హయాంలో ఇళ్ల పంపిణీ

- ఇందిరమ్మ ఇండ్లు చూస్తే కేటీఆర్‌కు ఎందుకింత కడుపుమంట..?
- పేదల ఇళ్ల పై రాజకీయాలు చేయడం సిగ్గుచేటు
- ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న కేటీఆర్..
- కేటీఆర్‌పై మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఫైర్
- బోడుప్పల్‌లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలించిన మాజీ మేయర్, మాజీ కార్పోరేటర్లు



జయభేరి, మేడిపల్లి :

మాజీ మంత్రి కేటీఆర్ ఇందిరమ్మ ఇండ్లపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మండిపడ్డారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మేడ్చల్ జిల్లా బీబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ... "పేదలకు ఇళ్లు ఇస్తుంటే కేటీఆర్‌కు ఎందుకు ఇంత కడుపుమంటో ప్రజలకు అర్థం కావడం లేదు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేరుతో మోసం చేశారు.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుంటే వాటిపై విమర్శలు చేయడం దౌర్భాగ్యం. ప్రజల సమస్యలు చూడకుండా రాజకీయ విమర్శలతో కాలక్షేపం చేయడం కేటీఆర్‌కు అలవాటైపోయింది" అని ఘాటుగా విమర్శించారు. "బీఆర్ఎస్ హయాంలో వేలాది మంది పేదలు ఇళ్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా ఇండ్ల కేటాయింపులు చేస్తోంది. పేదల ఆనందాన్ని కూడా జీర్ణించుకోలేక కేటీఆర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు మరాటి మల్లేష్, దయ్యాల అలివేలు, రాహూల్, యువజన నాయకులు అసర్ల బీరప్ప, జన్నె రాజు, అంబాల అరవింద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని గింజను కొనుగోలు చేస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



జయభేరి, తుర్కపల్లి, మే 27 :

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం కు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉంచిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ వెంటనే కొనుగోలు కేంద్రానికి చేరుకొని రైతులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి అధైర్యానికి గురికా వద్దని ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని భరోసాని ఇచ్చారు. అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారని, రైతు శ్రమ వృధా కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా వెంటనే అదనపు లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు నూతనంగా వంగా పెల్లి గోదాములో దాన్యం నిల్వ చేసేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందని లారీ కాంట్రాక్టర్లతో మాట్లాడి బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల్లో ఉన్న ధాన్యాన్ని అదనపు లారీలతో లోడు చేసి వంగపల్లి గోదాంలో ఆన్ లోడ్ చేయవలసిందిగా తెలిపారు. రైతులు రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి రాకూడదని ధాన్యం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్టు తెలిపారు .రైతుల ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గోదాం వద్ద అన్లోడ్ విషయంలో ఏ అధికారి, ఏ కాంట్రాక్టు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని అన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో కూడా రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ విప్పుకు తమ సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు సోముల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్, ధరావత్ రమేష్ ,నాయక్ బానోతు బుల్లి వీరన్న, నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య, రామగోని వెంకటేష్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## రోజూ నీరు ఎక్కువ తాగండి

జయభేరి, న్యూఢిల్లీ, మే 27 :

శరీరంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో పలు జాగ్రత్తలు సూచించారు. నిత్యం తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిక ద్వారా ఆయన ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు. వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచించారు .అతి తీవ్రమైన వేడి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. వృద్ధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఇళ్లు, దుకాణాల వద్ద ఆరుబయట పక్షులు, జంతువుల కోసం నీటిని ఉంచాలని కోరారు.

ఎండ కారణంగా ఎవరికైనా ఏమైనా అయితే ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు.తల తిరగడం, వికారం, అలసట వంటి వడదెబ్బ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినట్లు అనిపించినా, నీరసించినా వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడుతామని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులు, రైతులు, కార్మికులపై ఎక్కువగా ఉంటోందని అన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

జయభేరి, హయత్‌నగర్ :

మంగళవారం 26.05.2026 సాయంత్రం అందాజా 04:30 గంటల సమయంలో హయత్ నగర్ లోని లేబర్ అడ్డా దగ్గర రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తికి TS29T9629 నెంబర్ గల లారీ ఎల్బీనగర్ నుండి విజయవాడ వైపు వస్తు టక్కరివ్వగా అతనికి తీవ్ర గాయాలు కాగా అతనిని 108 అంబులెన్స్ సహాయంతో ఉస్మానియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఉస్మానియా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న అట్టి గుర్తు తెలియని వ్యక్తి నిన్న రాత్రి 09:30 గంటల సమయంలో మరణించటం జరిగినది. అట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లు అయితే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరు. అట్టి గుర్తుతెలియని వ్యక్తి వయసు అందజ 50 నుండి 55 సంవత్సరాలు ఉంటుంది. అతను చూడడానికి బిక్షగాని వలే ఉన్నాడు.

## రోడ్డు ప్రమాదం



జయభేరి, హయత్‌నగర్ :

ఉదయం సుమారు 04.00 గంటలకు, కిరాణా దుకాణం సరుకులతో నిండిన RJ 10 GA 8723 నంబరు గల ఒక లారీ మెడ్చల్ నుండి ఆటో నగర్ వైపు వెళ్తోంది. ఆ వాహనం కెప్టెన్ కుక్ సమీపానికి చేరుకున్నప్పుడు, లారీ టైరు పగిలిపోయింది. దీనివల్ల డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. ఇంతలో, TG07 W2459 నంబరు గల మరో టిప్పర్ లారీ వెనుక నుండి వచ్చి, పైన పేర్కొన్న లారీని వెనుక వైపు నుండి ఢీకొట్టింది. ఈ ధాటికి, నవీన్ అనే డ్రైవర్ గాయపడి లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు.



# పోస్టల్ చార్జీలు రూ.50 వరకు చెల్లించనాక్కరలేదు

- బీపీఎల్ కార్డుదారులకు సమాచారం ఉచితం
- RTIAS రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర. కిషన్ నాయక్

✍ **జయభేరి, దేవరకొండ :**

దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న బీపీఎల్ కార్డుదారులు ఎన్ని పేజీల సమాచారాన్నైనా ఉచితంగా పొందవచ్చు. చాలా మంది సహ చట్టం ప్రజా సమాచార అధికారులు దరఖాస్తు రుసుం మాత్రమే బీపీఎల్ కార్డుదారులకు ఉచితం, ఇచ్చే సమాచారం పేజీకి రూ.2 చొప్పున చెల్లించి తీసుకోవాల్సిందేనంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఈ చర్యలు నిబంధనలకు విరుద్ధం. అయితే బీపీఎల్ కార్డుదారులు దరఖాస్తురుసుంతోపాటు ఎటువంటి రుసుం చెల్లించకుండా కోరిన సమాచారాన్ని కూడా ఉచితంగా పొందవచ్చు. దరఖాస్తుదారుకు పంపే సమాచారం నిమిత్తం రూ. 50ల వరకు పోస్టల్ చార్జీలను అధికార యంత్రాంగం భరించాలి. అయితే పోస్టల్ ఛార్జీలు రూ. 50 దాటితే ఆ అదనపు రుసుంను మాత్రం దరఖాస్తుదారు చెల్లించాలి. ఈ విషయం సమాచార హక్కు చట్టం2005 నిబంధనలు 2012లో స్పష్టంగా ఉంది. అదే విషయాన్ని ధ్రువీకరిస్తూ కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, ప్రజా సమస్యలు ఫించన్ల మంత్రిత్వ శాఖ కూడా 3172012 తేదీన ఉత్తర్వు జారీ చేసింది. గతంలో ఇదే శాఖ బీపీఎల్ కార్డుదారులు సమాచారం కాపీల కోసం రుసుం, పోస్టల్ ఛార్జీలను చెల్లించనక్కరలేదని పేర్కొంటూ ఆఫీసు మెమోరాండం (నెంబర్ 12/9/2009ఐఆర్ తేది : 2452010) జారీ చేసింది కూడా ! కాగా బీపీఎల్ కార్డుదారులకు సమాచారం ఉచితమని సహ చట్టం లోని సెక్షన్ 7 (5) కూడా చెబుతుంది.






ఈ నేపధ్యంలో రెండు కేసుల్లో (ఫైలు నెంబర్లు సీఐసీ/ఎస్ఎం/ఏ/2011/001689 తేది :1992012, 2/22/2/2012/000795 తేది 11122012) కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన తీర్పులు బీపీఎల్ కార్డుదారులకు అండగా నిలిచాయని చెప్పవచ్చు. బీపీఎల్ కార్డుదారులకు ఉచితంగా సమాచారం అందించాలన్న ప్రభుత్వ ఆశయానికి వక్రభాష్యాలు చెప్పి దరఖాస్తుదారుల్ని తిప్పలు పెట్టిన అధికారులకు ఈ అప్పీళ్లలో సమాచార కమిషన్ అక్షింతలు వేసింది. దారిద్ర రేఖకు దిగువున ఉన్న పేదలకు దరఖాస్తు రుసుం మినహాయింపు మాత్రమే కాదు, కోరిన మొత్తం సమాచారాన్ని కూడా అధికార యంత్రాంగం ఉచితంగా ఇవ్వాలని ఈ కేసుల్లో అప్పటి కేంద్ర సమాచార ప్రధాన కమిషనర్ సత్యానంద మిశ్రా ఆదేశించారు. ఇదిలా వుండగా తెల్ల రేషన్కార్డు హెూల్డర్లు దరఖాస్తు రుసుము మాత్రమే కాదు కోరిన సమాచారానికి రుసుము చెల్లించనక్కరలేదని ఒరిస్సా హైకోర్టు కూడా తీర్పు చెప్పింది. సమాచారం మొత్తాన్ని ఉచితంగా ఇవ్వాలని కుంజా బీహారీ పాత్రో అనే పౌరుడు దాఖలు చేసిన పిటిషన్ పై ఇచ్చిన తీర్పులో హైకోర్టు పేర్కొంది.

సెక్షన్ 7 (5) : రుసుం మినహాయింపు ఎవరికి సహ చట్టం ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న నిరుపేదలు సమాచార హక్కు దరఖాస్తులకు రుసుం చెల్లించనక్కర లేదు. స.హ.చట్టం సెక్షన్ 7 (5) ప్రకారం ... సమాచారాన్ని అచ్చు రూపంలోనో, ఎలక్ట్రానిక్ రూపంలోనో అందించాల్సినపుడు, నిర్ణయించిన రుసుం సబ్ సెక్షన్ (6)కు లోబడి దరఖాస్తుదారు చెల్లించాలి. సెక్షన్ 6లోని సబ్ సెక్షన్ (1), సెక్షన్ 7లోని సబ్ సెక్షన్లు (1), (5) నిబంధనల ప్రకారం ఆ నిర్ణయించిన రుసుం సహేతుకంగా ఉండాలి. కాగా ప్రభుత్వం నిర్ణయం ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారి నుంచి ఎలాంటి రుసుం వసూలు చేయరాదని చట్టంలో స్పష్టంగా పేర్కొంది. తెలుపు రేషన్ కార్డుదారులంతా దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారే! వారంతా దరఖాస్తు రుసుం నుంచి మినయింపు పొందినట్టే ! దరఖాస్తుకు రేషన్ కార్డు జిరాక్సు జతచేయాలి. సలహాలు సూచనలు ప్రజా సమస్యలపై 9885122095 ని సంప్రదించగలరని కిషన్ నాయక్ తెలియజేసినారు.



## అంగన్వాడి కేంద్రంలో మహిళా వారోత్సవాలు

✍ **జయభేరి, తుర్కపల్లి, మే 27 :**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మహిళా వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తునికి సులోచన మాట్లాడుతూ గర్భిణీలకు రక్త పరీక్షలు, ఎనీమియా గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళా వారోత్సవాలను ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వంటల కాంపిటీషన్ నిర్వహించి తల్లులకు పౌష్టికాహారాల విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్యామల, భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం సంధ్యారాణి ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఏఐబిఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షునిగా ధూప్ సింగ్ నాయక్ ఎన్నిక



✍ **జయభేరి, తుర్కపల్లి, మే 27 :**

ఆలేరు నియోజకవర్గ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబిఎస్ఎస్) అధ్యక్షునిగా తుర్కపల్లి మండలం గుజ్జవానికుంట తండా సర్పంచ్ గుగులోతు ధూప్ సింగ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ధూప్ సింగ్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. బంజారా సమాజ ఉదయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దిరావత్ శీను నాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు బోయిన్పల్లి రమేష్ నాయక్, కిషన్ నాయక్, సుమన్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

## ధాన్యాన్ని వేగవంతంగా రవాణా చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి

✍ **జయభేరి, తుర్కపల్లి, మే 27 :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా రవాణా చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో గల ఐకెపి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ,ఇంకా ఎంత ధాన్యం నిలువలో ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎటువంటి ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజుకు తూకం వేసిన ధాన్యానికి అనుగుణంగా సరిపడ లారీలను అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను ప్రశ్నించారు. ప్రతిరోజు కనీసం నాలుగు లేదా ఐదు లారీల వరకు ధాన్యాన్ని కాంట వేసి మిల్లులకు పంపించాలని అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిలువలు పేరుకు పోకుండా నిరంతరం రవాణా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉన్నా కూడా రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు దాన్యం విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్నధాన్యంపై కవర్లను కప్పి ఉంచాలని, త్వరత్వరగా లారీలను తెప్పించి రవాణా వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు నిర్వాహకులకు తగు సూచనలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి తహసిల్దార్ రవికుమార్ ,ఆర్ ఐ జహంగీర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.





## చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

- 31న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఉద్యమకారుల సదస్సు.. కంది కట్ల జయ పిలుపు
- కేకే కేశవరావు కమిటీతో ప్రత్యేక సమావేశం
- 10 ఉమ్మడి జిల్లాల మహిళా ఉద్యమకారిణులు తరలిరావాలని విజ్ఞప్తి

✍ **జయభేరి, హైదరాబాద్, మే 27 :**

ఈనెల 31వ తేదీ ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళా కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కంది కట్ల జయ పిలుపునిచ్చారు. కేకే కేశవరావు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీతో ప్రత్యేక సమావేశం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళా ఉద్యమకారిణుల పాత్ర కీలకం రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి మహిళా ఉద్యమ నాయకులు, నాయకురాళ్లు, ఉమ్మడి జిల్లా కమిటీలు, జిల్లా కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, మండల బాధ్యులు, ముఖ్యంగా మహిళా ఉద్యమకారిణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆనాడు మహిళలందరూ భాగస్వామ్యం అయ్యారని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీల సాధన కోసం జరుగుతున్న నిరంతర పోరాటాలలో కూడా మహిళల పాత్ర గణనీయంగా ఉందని జయ గుర్తు చేశారు.

## కేరళలో ఈడీ భారీ చర్యలు, మాజీ ముఖ్యమంత్రి కుమార్తెపై దర్యాప్తు సెగ..

కేరళలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) బుధవారం భారీ చర్యలు చేపట్టి, కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (CMRL) కేసులో 10 ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. ఆర్థిక అవకతవకలు, నకిలీ ఖర్చుల పేరుతో డబ్బులు పంచారనే ఆరోపణలపై ఈ చర్యలు చేపడుతున్నారు. సమాచారం ప్రకారం, CMRL నుంచి కోట్ల రూపాయలు వేర్వేరు వ్యక్తులు, సంస్థలకు “ఖర్చు” పేరుతో ఇచ్చారని, అయితే చాలా చెల్లింపులు అనుమానాస్పదంగా, నకిలీవిగా ఉన్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. కంపెనీ డబ్బు ఎవరెవరికి చేరింది, దాన్ని ఎలా ఉపయోగించారో తెలుసుకునేందుకు ఈడీ ప్రయత్నిస్తోంది. ఈ కేసులో కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుటుంబం పేరు కూడా బయటకు వచ్చింది. దర్యాప్తు పరిధిలో ఆయన కుమార్తె వీణా విజయన్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఆమెకు కూడా CMRL నుంచి చెల్లింపులు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. అయితే, కుటుంబం గతంలోనే ఈ ఆరోపణలను ఖండించింది. ఈడీ బృందం తనిఖీలు చేసిన ప్రాంతాల నుంచి పలు పత్రాలు, డిజిటల్ రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కాగితాలు సేకరించింది. డబ్బుల లావాదేవీల పూర్తి వివరాలు బయటకు తీసేందుకు ఏజెన్సీ ఇప్పుడు ఆ పత్రాలను పరిశీలిస్తోంది.

## విద్యను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం.. ఎబివిపి

✍ **జయభేరి, దేవరకొండ :**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర విద్యా విధానంపై ప్రెస్ నోట్ ఇవ్వడం జరిగింది. నీళ్లు నిధులు నియామకాల కోసం ఆనాడు ప్రత్యేక తెలంగాణ కొరకు ఎంతోమంది విద్యార్థులు బలిదానాలు అర్పించి విద్యార్థుల భవిష్యత్తు కోసం కోరుకున్న ప్రత్యేక తెలంగాణ లో ఈరోజు చూసుకున్నట్లయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను పూర్తిగా గాలికి వదిలేసింది ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు బ్రాండ్ల పేరిట ఫీజు నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ నర్సరీ విద్యార్థులకు లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నారని పుస్తకాలు యూనిఫాం ల పేరిట ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుండి ఫీజు దోపిడీకి పాలు పడుతున్నారని, బస్సు సౌకర్యం పేరిట అడ్డదారిన వేలు రూపాయలను వసూళ్లు చేస్తున్నారని, ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో, వసతి గృహాలు మాత్రం అరకొర వసతులు, సౌకర్యాలతో నరక కూపాల్లా ఉన్నాయి అని మరో రెండు వారాల్లో పాఠశాలలు పునః ప్రారంభం కాబోతున్న ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఇచ్చే పాఠ్య పుస్తకాల ఊసు అసలే లేదని, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతూ రోజు రోజుకు విద్యార్థుల సంఖ్య పడిపోతుంటే మరో వైపు ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా విస్తరించి విద్యను వ్యాపారం చేస్తున్నాయి అని ఈ విషయంలో పట్టించుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారని అరి కట్టి, ప్రభుత్వ పాఠశాలను మెరుగు పరుస్తూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను, వసతి గృహాల వసతులను అభివృద్ధి పరిచి పాఠశాల విద్యలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని లేని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి భారీ విద్యార్థి ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి పగిళ్ల విక్రం, నగర జాయింట్ సెక్రెటరీ రాకేష్, గుండాల శివరామరాజు, అరవింద్, శంకర్, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్'

- ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు
- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



✍ **జయభేరి, దేవరకొండ :**

భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## ఇన్సూరెన్స్ సొమ్ము కోసం భర్తను లేపేసింది

✍ **జయభేరి, మంచిర్యాల, మే 27 :**

వివాహేతర సంబంధం కొనసాగించడం, రూ.2 కోట్ల బీమా సొమ్ము కోసం భార్యే సుపారీ ఇచ్చి భర్తను హత్య చేయించిన ఘటన మంచిర్యాల జిల్లాలో కలకలం రేపింది. మంచిర్యాల డీసీపీ భాస్కర్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడి పేటకు చెందిన సాయిని కుమార్ (45) తన మోటార్ సైకిల్ పై ఈ నెల 22న మంచిర్యాల వైపు వెళ్తుండగా ప్రమాద వశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని స్థానికులు 108లో కరీంనగర్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ప్రమాదంపై అనుమానం ఉండటంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. సాయిని కుమార్ భార్య భారతికి గుడిపేటకు చెందిన లగిశెట్టి సురేందర్ కు వివాహేతర సంబంధం ఉంది. తమ మధ్య ఉన్న బంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని అతడిని హత్య చేయాలని ఇద్దరు భావించారు. 2025 జనవరి నుంచే భర్త పేరిట ఎల్.ఐ.సీ.,తో పాటు పలు బీమా సంస్థలలో ప్రీమియంలు చెల్లిస్తూ వస్తుంది. కుమార్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే సుమారు రూ.2 కోట్ల వరకు వస్తుందని వారి అంచనా. కుమార్ గుడి పేటకు చెందిన రామ్ మల్లేశ్ వద్ద రూ.60వేలు అప్పుగా తీసుకొని చెల్లించకపోవడంతో ఇంటికి వెళ్లి గొడవ చేసేవాడు. ఈ క్రమంలో మల్లేష్ కుమార్ భార్య భారతితో పరిచయం ఏర్పడింది. తన భర్తను హత్య చేస్తే రూ. 10లక్షల సుపారీ ఇస్తానని గత నెలలో రూ.2లక్షలు మల్లేష్ కు భారతి, సురేందర్ చెల్లించారు. తాను ఒక్కడే ఈ హత్య చేయలేనని మంచిర్యాలలోని ఎల్.ఐ.సీ కాలనీకి చెందిన శ్రీరామ్ తో జతకూడాడు. పథకం ప్రకారం ఈ నెల 22న ముల్కల్ల గ్రామ శివారులో రామ్ మల్లేశ్, శ్రీరామ్ లు, కుమార్ కు అతిగా మద్యం తాగించి ఇనుప సుత్తితో తలపై బలంగా కొట్టి గాయపరిచారు.

## యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతుల పూజలు

- వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు



✍ **జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) తమ కుటుంబ సమేతంగా బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ తమ కుటుంబంతో కలిసి యాదగిరిగుట్టకు వెళ్లి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. అక్కడ పురోహితులు ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులపై అక్షింతలు చల్లి ఆశీర్వచనం పలికారు. స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.



## యాదగిరిగుట్టలో గవర్నర్ సతీమణి పూజలు

✍ జయభేరి, యాదగిరిగుట్ట, మే 27:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సతీమణి జానకి శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బుధవారం రోజున గవర్నర్ సతీమణి కూతురు, కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి క్షేత్రాన్ని దర్శించుకున్న సాంప్రదాయబద్ధంగా ఆలయ ఈవో,అర్చకులు స్వాగతించి ప్రత్యేక దర్శనం కల్పించగ స్వయంభు నరసింహ స్వామిని దర్శించు కున్న ఆమె కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్ లడ్డు ప్రసాదం జ్ఞాపికను అందజేశారు. శ్రీ స్వామివారిని దర్శించుకున్న గవర్నర్ సతీమణి కొండపైన గల శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామిని శివాలయ దర్శనం కూడా చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేవాదాయ శాఖ కమిషనరేట్ ముందు యాదాద్రి పరిరక్షణ కమిటీ ధర్నా

- వర్తక సంఘం రద్దుకై పట్టు వీడని కమిటీ
- బీజేపీ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మద్దతు




✍ జయభేరి, హైదరాబాద్, మే 27:

గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పని చేశాను. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం విషయం నాకు తెలుసు. వర్తక సంఘం రద్దు డిమాండ్ ను తప్పక పరిశీలిస్తానని అంటూ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు హామి ఇచ్చారని యాదాద్రి పరిరక్షణ కమిటీ విలేఖరుల సమావేశంలో తెలిపారు. కొండపైన వర్తక సంఘాన్ని రద్దుచేసి టెండర్లు ఆహ్వానించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి పరిరక్షణ కమిటీ బుధవారం దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించింది. ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ వినతి పత్రాన్ని అందుకున్న కమీషనర్ పైవిధంగా హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

**అన్ని దేవస్థానాలలోనూ షాపులకు టెండర్లు...**

యాదగిరిగుట్ట దేవస్థానం సహా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల వద్ద షాపులకు టెండర్లు ఆహ్వానించి, ప్రభుత్వం పారదర్శకతను ప్రదర్శించాలని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ మద్దతు ప్రకటిస్తూ ప్రసంగించారు. కొత్తగా టెండర్లు ఆహ్వానించడం వల్ల ప్రతి ఏటా దేవస్థానానికి 20 నుండి 30 కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. తద్వారా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. స్థానిక నిరుద్యోగులతో పాటు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా జేఏసీగా ఏర్పడి ఉద్యమిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ ధర్నాలో కాటబత్తిని ఆంజనేయులు,పల్లపు బాలయ్య, బండ రామ స్వామి, దేవపూజ అశోక్, బుగ్గ ఆంజనేయులు, కొన్నె సంజీవ, బండి అనిల్, ముక్కెర్ల వెంకటేష్, నర్సింహా, కర్రె ప్రవీణ్, మాటూరి బాలయ్య, మిర్యాల క్రిష్ణ, పల్లపు రవి, దార నవీన్, దొమ్మాట ప్రభాకర్, మందోజ్ నరేష్, వాల్మీకి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాఫిక్ సిఐ శంకరయ్యకు ఘన సన్మానం

- శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రింట్ మీడియా షాద్ నగర్ డివిజన్ ప్రెసిడేంట్ ఫణీంద్ర, యూనియన్ నాయకులు







✍ జయభేరి, షాద్ నగర్ :

షాద్ నగర్ ట్రాఫిక్ సిఐగా శంకరయ్య నిన్న బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ జర్నలిస్టులు టియుడబ్ల్యూజె (ఐజేయు) యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో కలిశారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర సమక్షంలో జర్నలిస్టులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో పని చేసి మంచి పేరు పొందినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తిరిగి షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరడం సంతోషకరమని అన్నారు. గతంలో ఇక్కడే విధులు నిర్వహించిన అనుభవం ఉన్నందువలన ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరిస్తారని విశ్వసించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా షాద్ నగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ నాయక్, జిల్లా అధ్యక్షులు భాస్కర్, సంయుక్త కార్యదర్శి దర్శన్ గౌడ్, బన్నే శ్రీకృష్ణ, గంప మోహన్ తదితరులు పాల్గొన్నారు.







# కుటుంబాన్ని బలి తీసుకున్న అప్పు

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య
- మృతుల్లో భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలు
- మామిడి తోటలో భార్య, ఇద్దరు పిల్లలను సంపులో పడేసి తాను ఉరివేసుకొని ఆత్మహత్య
- దోకూర్ లో విషాదం

✍ జయభేరి, దేవరకద్ర :

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధకు ఓ కుటుంబం బలైపోయింది. విధి ఆడిన నాటకంలో ఆ కుటుంబం పావైంది. బతుకుపై ఉన్న ఆశతో కాలం గడుపుతున్న ఆ కుటుంబం పరలోకానికి పయనమయింది. అప్పుల బాధ తట్టుకోలేక ఓ వ్యక్తి భార్య, తన ఇద్దరు పిల్లలను సంపులో పడేసి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండల పరిధిలోని సలికేలపురంలో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మృతుల కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దేవరకద్ర మండలం దోకూర్ గ్రామానికి చెందిన గంగుల నర్సిములు (40) తన భార్య పిల్లలతో కలసి సలికేలపురం శివారులో ఓ మామిడి తోటను లీజుకు తీసుకొని వ్యాపారం చేస్తున్నారు. అక్కడ తన భార్య ఎల్లమ్మ (36), కుమారుడు సాయి నిహాల్ (15), కూతురు సాహితీ శ్రీ (13)లతో కలిసి తోటలోనే ఉన్న ఓ ఇంటిలో గంగుల నర్సిములు ఉంటున్నారు. ఈ క్రమంలో వ్యాపారం కోసం కొన్ని లక్షల రూపాయల అప్పును గంగుల నర్సిములు చేయాల్సి వచ్చింది. అయితే అప్పుల బాధ ఎక్కువ కావడంతో నర్సిములు మంగళవారం అర్ధరాత్రి భార్య, కొడుకు, కూతురులను అక్కడే ఉన్న నీటి సంపులో కాళ్లు చేతులు కట్టేసి పడేశాడు. ఆ తర్వాత ఈ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఇంట్లో అందర్నీ చంపేశాను.. తాను కూడా ఉరి వేసుకుంటున్నాను.. అని చెప్పి తాను కూడా అక్కడే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో మృతుల బంధువులు, గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతుల శవాలను బుధవారం సాయంత్రం వారి స్వగ్రామానికి తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన ఒక కుటుంబం అప్పుల బాధను భరించలేక బలవన్మరణానికి పాల్పడడంతో మృతుల స్వగ్రామమైన దోకూర్ లో విషాద ఛాయాలు అలుముకున్నాయి. జరిగిన సంఘటన గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుల శవాల పక్కన పడి మృతుల కుటుంబ సభ్యులు రోధించిన తీరు అందరిని కలిసివేసింది.





## తడచిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటాం

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- రైతులు ఎవరు పడవద్దని సూచన
- రైతు సంక్షేమమే ధేయంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం
- బిఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలను నమ్మొద్దు
- మన పాలమూరు రైతు బిడ్డ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్నారు

✍ జయభేరి, దేవరకద్ర :



ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎవరు కూడా ఆ ధైర్యపడవద్దని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం పాలుపోక రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు, కల్లాల దగ్గర ఫొటోలకు పోజులు ఇస్తూ ప్రజా ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ రోజు వరకు 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, దాదాపు రూ. 7,245 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ రెండున్నరేళ్లలో అన్నదాతల సంక్షేమం కోసం ఒకేసారి 2 లక్షలు రైతు రుణమాఫీ చేశాం, పెట్టుబడి సహాయంగా రైతు భరోసా ఎకరాకు 12 వేలు అందిస్తున్నామన్నారు. సన్నాలకు అదనంగా రూ.500/ బోనస్ ఇస్తున్నాం, కౌలు రైతులను ఆదుకుంటున్నాం, రైతు బీమా అందిస్తు న్నామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశాం, హమాలీల, గన్ని బ్యాగుల కొరతలేకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తు న్నామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే ట్రాన్స్ స్పోర్ట్ వాహనాలద్వారా మిల్లులకు, గోదాములకు తరలిస్తున్నామన్నారు. స్వయంగా ముఖ్య మంత్రి ఈ విషయంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటాం అని ప్రతిపక్షాలు వదంతులను వ్యాప్తి చేయడం ఆపాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.



## శుభాకాంక్షలు తెలిపిన వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు

✍ జయభేరి, దేవరకద్ర :

వివాహ వార్షిక మహోత్సవ సందర్భంగా తమకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) బుధవారం రాత్రి కృతజ్ఞతలు తెలిపారు. మా వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యక్షంగా ఫోన్ కాల్స్ ద్వారా మరియు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రేమతో శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,బంధువులు, మిత్రులు, అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే అన్నారు.మీ అందరి ఆశీస్సులు, ప్రేమాభిమానాలు మాకు ఎంతో ఆనందాన్ని మరింత ఉత్సాహం ఇచ్చాయన్నారు. ఇలాగే మీ ప్రేమ, ఆదరణ ఎల్లప్పుడు మాపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. మీ అభిమానానికి ఎల్లప్పుడూ తాను రుణపడి ఉంటానని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.

## వైభవంగా లక్ష పుష్పార్చన

- యాదాద్రి నిత్య రాబడి 27.43 లక్షలు

✍ జయభేరి, యాదగిరిగుట్ట, మే 27 :



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో ఏకాదశి పర్వదిన పురస్కరించుకొని శ్రీ ఆండాలమ్మ వారికి వైభవంగా లక్ష పుష్పార్చన పూజ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. బుధవారం రోజున తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాత సేవ, అభిషేకం,అర్చన, సుదర్శన నరసింహ హోమం, నిత్య కళ్యాణం కంకర్యములను నిర్వహించారు. ఆలయ మండపంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవమూర్తులైన అమ్మవారికి వివిధ రంగుల పుష్పాలతో లక్ష పుష్పార్చన పూజ మహోత్సవాన్ని అర్చకులు శాస్త్రవేత్తంగా నిర్వహించగా భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. సాయంత్రమే ఆలయంలో వెండి జోడి సేవ,దర్బార్ సేవ, పవళింపు సేవలో భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. వేసవి సెలవులు కావడంతో స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి దర్శనార్థం భక్తులు తరలివస్తున్నారు. యాదాద్రి అనుబంధ ఆలయమైన శ్రీ పాత లక్ష్మీ నర సింహ స్వామి ఆలయంలో కూడా ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవాలను దర్శించుకున్న భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు.

**ఆలయ నిత్య రాబడి...**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిత్య రాబడిలో బుధవారం రోజున 27,43,502 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు ప్రకటించారు.

## పలు జిల్లాలకు వర్ష సూచన

✍ జయభేరి, హైదరాబాద్ :

వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో వర్షాలపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కల్లాల్లోని ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తైన కేంద్రాల నుంచి టార్పాలిన్లను తరలించాలని అన్నారు.. బలమైన ఈదురుగాలులు వీస్తాయన్న వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు....



# క్వాలిఫయర్ 2లో రాజస్థాన్..!

ఓపెనర్ల నుంచి ఆరో బ్యాటర్ వరకూ అందరూ దంచికొట్టగల సమర్థులే. ఇదివరకే తమ వైల్డ్‌ఫైర్ ఆటతో ఐపీఎల్ రికార్డు స్కోర్‌ను షేక్ చేసిన రికార్డు ఉండనే ఉంది. ఇంకేముంది ఎలిమినేటర్‌లో 244 పరుగుల లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్(SRH) ఉఫ్‌మనిపిస్తుందనుకుంటే.. అనూహ్యంగా కుప్పకూలింది. పదిహేనేళ్ల వైభవ్ సూర్యవంశీ(97) ఊచకోతతో డీలా పడిన హైదరాబాద్‌ను జోఫ్రా ఆర్చర్(583) పవర్ ప్లేలోనే పడగొట్టాడు. ఓపెనర్లను ఇషాన్(33) ఔట్ చేసి మ్యాచ్‌ను రాజస్థాన్ వైపు తిప్పాడు. నితీశ్ రెడ్డి(38) కాసేపు నిలబడినా ఆరెంజ్ ఆర్మీ ఘోర ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. అదిరే విక్టరీ కొట్టిన రాజస్థాన్ మే 29న క్వాలిఫయర్ 2లో గుజరాత్ టైటాన్స్‌ను ఢీకొట్టనుంది. చావోరేవో పోరులో బ్యాటర్లు, బౌలర్ల వైఫల్యంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంటిదారి పట్టింది. ఎలిమినేటర్‌లో చెత్తాటతో రెండో టైటిల్ వేటను నాకౌట్ దశలోనే ముగించింది. ప్లాన్ ఏ, ప్లాన్ బీ, ప్లాన్ సీ ఉందన్న కమిన్స్ సేనకు వణుకు పుట్టిస్తూ వైభవ్ సూర్యవంశీ(97) సిక్సర్ల మోతతో భారీ స్కోర్ కొట్టిన రాజస్థాన్.. ఆర్చర్(583) నిప్పులు చెరగడంతో పవర్ ప్లేలోనే మ్యాచ్‌ను తమ గుప్పిట్లోకి తీసుకుంది. టాపార్డర్ కూలినా.. క్లాసెన్(18) ఉన్నాడులే అనే సన్‌రైజర్స్ ధైర్యాన్ని యశ్ పంజా లాగేసుకున్నాడు. క్లాసెన్‌ను అతడు ఎల్బీగా ఔట్ చేయగా ఓటమి ఖాయమైంది. భారీ విజయంతో క్వాలిఫయర్‌కు 2కు దూసుకెళ్లింది.

ప్లే ఆఫ్స్‌లో ఓడితే మరో అవకాశం ఉండదని తెలిసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శనకు మూల్యం చెల్లించుకుంది. 244 పరుగుల లక్ష్యం పెద్దది కావడంతో దూకుడుగా ఆడి తలొక అర్ధ శతకంతో గెలిపిస్తారనుకుంటే టాపార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. అందుకు కారణం ఆదిలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను జోఫ్రా ఆర్చర్(583) గట్టి దెబ్బ కొట్టడమే. ఓపెనర్ అభిషేక్ శర్మ(0)ను రెండో బంతికే డకౌట్ చేసిన అతడు.. సిక్సర్లతో వేగంగా ఆడుతున్న ఇషాన్ కిషన్(33)ను స్లో బంతితో బోల్తా కొట్టించాడు. బ్యాటింగ్ ఆర్డర్లో ముందొచ్చిన స్మరణ్ రవిచంద్రన్(1) బంతిని అంచనా వేయలేక బర్గర్ ఓవర్లో వెనుదిరిగాడు. టపటపా మూడు వికెట్లు పడిన వేళ.. ట్రావిస్ హెడ్(17), హెన్రిచ్ క్లాసెన్(18)లు ఆచితూచి ఆడబోగా.. హెడ్‌ను బౌల్డ్ చేసిన ఆర్చర్ సన్‌రైజర్స్‌ను ఓటమి వైపు నడిపాడు. కీలక వికెట్లు పడినా క్లానెస్ జతగా తెలుగబ్బాయి నితీశ్ రెడ్డి(38) జట్టును గెలిపించాలనుకున్నాడు. కానీ, యశ్ రాజ్ పంజా వేసిన 7వ ఓవర్లో క్లాసెన్ ఎల్బీగా వెనుదిరిగగా 81 వద్దే సన్‌రైజర్స్ ఐదో వికెట్ పడింది. ఉన్నంతసేపు చూడచక్కని షాట్లు ఆడిన నితీశ్‌ను జడ్డూ.. కమిన్స్(1)ను సుశాంత్ ఔట్ చేయడంతో ఇంప్యాక్ట్ సబ్ సలీల్ అరోరా(35) కాసేపు పోరాడాడు. 47పరుగుల తేడాతో గెలుపొందిన పరాగ్ సేన మే 29న ఇదే మైదానంలో గుజరాత్‌తో అమీతుమీ తేల్చుకోనుంది.

ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ(97) రికార్డులను బద్ధలు కొడుతూ ఆడిన తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఎలిమినేటర్‌లో రాజస్థాన్ రాయల్స్ కొండంత స్కోర్ చేసింది. ముల్లన్‌పూర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేస్ దళాన్ని వణికిస్తూ 16 బంతుల్లోనే అర్ధ శతకం బాదిన వైభవ్.. తృటిలో రికార్డు శతకాన్ని చేజార్చుకున్నాడు.

అనంతరం ధ్రువ్ జురెల్(50) హాఫ్ సెంచరీతో రాణించగా 250 ప్లస్ కొట్టేలా కనిపించింది రాజస్థాన్. కానీ, డెత్ ఓవర్లలో 36 పరుగులే ఇచ్చిన హైదరాబాద్ ప్రత్యర్థిని 243కు కట్టడి చేసింది. మెరుపు అర్ధ శతకం బాదిన వైభవ్ ఒకే సీజన్‌లో క్రిస్ గేల్ పేరిట ఉన్న 59 అత్యధిక సిక్సర్ల రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 65 సిక్సర్లున్నాయి.



# స్వియాటెక్ జోరు..

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో పోలాండ్ స్టార్ ఇగా స్వియాటెక్ జోరు కొనసాగుతున్నది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో మూడో సీడ్ స్వియాటెక్ 62, 63తో సారా బెజ్లెక్‌పై అలవోక విజయం సాధించింది.

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో పోలాండ్ స్టార్ ఇగా స్వియాటెక్ జోరు కొనసాగుతున్నది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో మూడో సీడ్ స్వియాటెక్ 62, 63తో సారా బెజ్లెక్‌పై అలవోక విజయం సాధించింది.

తద్వారా ఫ్రెంచ్ ఓపెన్‌లో తన విజయాల రికార్డును 423కు పెంచుకుంది.మిగతా మ్యాచ్ ల్లో స్వితోలినా 60, 64తో క్యువెడోప్పై, బెనిచ్ 64, 60తో మెక్‌నలీపై గెలిచి ముందంజ వేశారు. పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్ సినర్ 61, 63,64తో టాబర్‌పై, జొకోవిచ్ 63,62, 67,63తో రోమర్‌పై గెలిచారు.



# ఆరోగ్యకరమైన కళ్లను పొందండి!

స్పష్టమైన కంటిచూపు కోసం 7 సులభమైన టిప్స్..

ప్రస్తుతం డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర స్క్రీన్‌లు ఉపయోగించడం అనేది కంటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్న విషయం తెలిసిందే. మనం ఎక్కువ సేపు స్క్రీన్‌ను చూసినా, కంటి కండరాలు అలసిపోతాయి, కళ్ళు పొడిబారతాయి. అంతేగాక, చూపు సమస్యలు పెరిగిపోతాయి. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం సరైన జీవనశైలి, పోషకాహారం, కొన్ని చిట్కాలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**1. 20-20-20 సూత్రం:**

అందరికీ తెలిసిన 202020 రూల్‌ని పాటించడం ద్వారా స్క్రీన్ చూడడం వల్ల కంటి కండరాలపై పడ్డ ఒత్తిడిని తగ్గించవచ్చు.

ప్రతి 20 నిమిషాలకు స్క్రీన్ చూడటం ఆపాలి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు గమనించాలి. ఈ అలవాటు కంటి కండరాలకు విశ్రాంతి ఇచ్చి, కళ్ళు పొడిబారడం, అలసటను తగ్గిస్తుంది.

**2. సరైన భంగిమ:**

స్క్రీన్ కళ్లకు కనీసం ఒక చేతి దూరంలో ఉండాలి. స్క్రీన్ కంటి స్థాయికి కాస్త దిగువగా ఉండేలా పొజిషన్ చేయాలి. గదిలో తగినంత వెలుతురు ఉండాలి, మరీ చీకటి లేదా మరీ ఎక్కువ కాంతి ఉండకూడదు.

**3. కనురెప్పలు వాల్చడం:**

స్క్రీన్ ఉపయోగిస్తున్నప్పుడు కనురెప్పలు సరిగ్గా వాల్చడం చాలా ముఖ్యం. మీరు కనీసం 60% తక్కువగా కనురెప్పలు వాల్చే అవకాశం ఉంటుంది. కనురెప్పలు వాల్చడం వల్ల కళ్ళు తేమగా ఉంటాయి, కళ్ల పొడిబారడం తగ్గుతుంది.

**4. నిద్ర, హైడ్రేషన్:**

ప్రతిరోజూ 7-9 గంటల పాటు నిద్రపోవాలి. నిద్రలేమి వల్ల కళ్ళలో పొడిబారడం, కనురెప్పలు అవడం, దృష్టి మసకబారడం వంటి సమస్యలు వస్తాయి. ప్రతిరోజూ 8-10 గ్లాసుల నీరు తాగాలి. డీహైడ్రేషన్ వల్ల కూడా కళ్ళు పొడిబారతాయి.

**5. UV రక్షణ:**

బయట ఉన్నప్పుడు UV రక్షణ ఉన్న సన్‌గ్లాసెస్ ధరించండి. ఇది కంటి శుక్లాలు, రెటీనా సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**6. పోకాహారం**

కంటి ఆరోగ్యం ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కంటికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన పోషకాలు:

**విటమిన్ A:** క్యారెట్లు, బొప్పాయి

**లూటిన్ & జింక్:** ఆకుకూరలు (పాలకూర), గింజలు

**ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్:** చేపలు, వాల్‌నట్స్, విత్తనాలు

**సిట్రస్ పండ్లు:** నారింజ, నిమ్మ


**7. కంటి వ్యాయామాలు**

**కనురెప్పలు ఆర్పడం:** కళ్ళను 10-15 సార్లు వేగంగా ఆర్పండి. ఆ తర్వాత కళ్ళు మూసి విశ్రాంతి తీసుకోండి.

**కనుబొమ్మలను తిప్పడం:** కళ్ళను నెమ్మదిగా వృత్తాకారంలో తిప్పండి. మొదట క్లాక్ వైజ్, తర్వాత యాంటీ క్లాక్ వైజ్.

**దృష్టిని మార్చడం:** మీ బొటనవేలును ముఖం దగ్గర ఉంచి దానిపై దృష్టి పెట్టండి, తర్వాత దూరంగా ఉన్న వస్తువుపై దృష్టి పెట్టండి.


ఈ చిట్కాలు కంటిపై ఒత్తిడిని తగ్గించి, చూపు దెబ్బతినకుండా కాపాడతాయి. అయితే, కంటి సమస్యలు సీరియస్‌గా మారితే.. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.



# ఇండస్ట్రీని షేక్ చేసిన హీరోయిన్..



హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగమ్మాయి.. కానీ ముందు తమిళంలో మంచి పేరు సంపాదించుకుంది. ఆ తర్వాతే టాలీవుడ్ వైపు అడుగులు వేసింది. గ్లామర్ రోల్స్ కాకుండా తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న కథలను ఎంచుకుంటూ.. అందమైన రూపం, సహజ నటనతో ప్రేక్షకుల హృదయాలు గెలుచుకుంది. వెంకీ సరసన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో భాగ్యం పాత్రలో అద్భుతమైన నటనతో తెలుగు అడియన్స్ గుండెల్లో స్థానం సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఆమెకు అవకాశాలు వస్తాయనుకున్నప్పటికీ అంతగా రాలేదు. తన సినీ ప్రయాణంలో ఎదుర్కొన్న అవమానాలు, ఇండస్ట్రీలో అప్పట్లో ఉన్న విమర్శల గురించి బయటపెట్టింది. హీరోయిన్ అంటే తప్పనిసరిగా అందంగా, తెల్లగా, సైజ్ జీరో ఉండాలనే రూల్స్ ఉండేవి. 15 ఏళ్ల క్రితం కథానాయికగా రాణించాలంటే కచ్చితంగా బొమ్మలాగా ఉండాల్సిందే అనే మైండ్ సెట్ ఉండేది. రంగు తక్కువగా ఉంటే నువ్వు హీరోయినా.. కనీసం ఫ్రెండ్ క్యారెక్టర్ కు కూడా పనికిరావు అని అవమానించేవారు అంటూ అప్పట్లో తనకు ఎదురైన పరిస్థితులను వెల్లడించింది. అప్పట్లో తనను అవమానిస్తుంటే.. విమర్శిస్తుంటే ఎంతో బాధగా ఉండేదని తెలిపింది. అప్పటివరకు హీరోయిన్ కావాలన్న పెద్ద ఆశలు తనలో లేవని.. కానీ ఆ అవమానాలే తనలో కొత్త పట్టుదలను రగిలించాయని తెలిపింది. నేనెందుకు హీరోయిన్ కాలేను.. నన్ను నేను ప్రూవ్ చేసుకోవాల్సిందే. ఎన్ని అడ్డంకులు వచ్చినా నటిగా నిలబడాలని నిర్ణయించుకున్నా.. అందుకే ప్రతి అవకాశం కోసం ఎదురుచూశా.. వచ్చిన ప్రతి ఛాన్స్ ఉపయోగించుకుని నన్ను నేను ప్రూవ్ చేసుకున్నా అంటూ ఎమోషనల్ అయ్యారు ఐశ్వర్య రాజేష్.




## జపాన్ అభిమానులకు షాక్ ఇచ్చిన పెద్ది..

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్ఆర్ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కానట్లైంది. ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ సినిమాపై అంచనాలు పెరుగుతుండగా, జపాన్ విడుదల వాయిదా వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## రాజమౌళి సినిమా తర్వాత మహేష్ నెక్స్ట్ టార్గెట్ ఇదేనా?..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత భారీ ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. దర్శక దిగ్గజం రాజమౌళితో కలిసి చేస్తున్న భారీ చిత్రంపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను పాన్ ఇండియా స్థాయిని దాటి, గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా పెట్టుకుని రూపొందిస్తున్నారని సినీ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. అడ్వెంచర్, యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం మహేష్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా నిలవనుందని భావిస్తున్నారు. ప్రపంచ స్థాయి విజువల్స్, అంతర్జాతీయ స్థాయి కథనంతో ఈ సినిమా రూపొందుతుందనే అంచనాలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ఈ భారీ ప్రాజెక్ట్ తర్వాత మహేష్ బాబు ఎవరితో సినిమా చేయబోతున్నారన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. గ్లోబల్ స్థాయి సినిమా తర్వాత అదే స్థాయి అంచనాలను అందుకునే దర్శకుడిని ఎంపిక చేయడం పెద్ద సవాల్‌గా మారుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి సమయంలో మహేష్ తదుపరి ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో మహేష్ సినిమా చేసే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. సందీప్ రెడ్డి వంగా తన సినిమాల్లో చూపించే ఇంటెన్స్ ఎమోషన్స్, పవర్‌ఫుల్ పాత్రలు, ప్రత్యేకమైన కథన శైలి కారణంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అందుకే రాజమౌళి సినిమా తర్వాత వచ్చే భారీ అంచనాలను కొనసాగించగలిగే దర్శకుడు సందీప్ కావచ్చని అభిమానులు కూడా చర్చించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సినీ వర్గాల్లో వినిపిస్తున్న ప్రచారం మాత్రమే కావడంతో దీనిపై పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఈ కాంబినేషన్ నిజమైతే మాత్రం టాలీవుడ్‌లో మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టినట్టే అవుతుంది.

## ఆడుతుందో లేదో తర్వాత.. చిన్న సినిమాను అందరూ ప్రమోట్ చేయాలి




నిహాల్, ప్రియాదేశ్ పాగ్, అర్జున్ సీహెచ్, కాజల్ తివారీ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం సందిగ్ధం. తెర చేప ఫేం నవీన్ సంకరపు విలన్‌గా నటించాడు. ఈ చిత్రాన్ని మే 29న విడుదలచేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి.
ప్రమోషనల్ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చిన్న సినిమాలను అందరూ ప్రోత్సహించాలన్నారు. ఈ మధ్య అసలు టైటిల్స్ ఎలా ఉంటున్నాయో అంతా చూస్తున్నాం.. ఈ సినిమాకు మాత్రం అచ్చమైన అచ్చ తెలుగులో టైటిల్ పెట్టారు. టీజర్, ట్రైలర్ గమనిస్తే సినిమా టీం ఎంతో కష్టపడి అడవుల్లో సందిగ్ధం సినిమా చేశారని తెలుస్తోంది.
ప్రస్తుతం ప్రమోషన్స్ పంథా మారింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి సోషల్ మీడియా వరకు వచ్చింది. నాలాంటి వ్యక్తికి ఇన్‌స్టాగ్రాం ఉండదు. మరి నాకు ఎలా తెలుస్తుంది. ఇలాంటి చిన్న సినిమాను అందరూ ముందుండి ప్రమోట్ చేయాలన్నారు. సినిమా ఆడుతుందో లేదో అనేది తర్వాత విషయమని అసలు సినిమా ఒకటి వస్తుందని అందరికీ తెలియజేయాలన్నారు.
డైరెక్టర్ పార్థసారిథి మాట్లాడుతూ.. ఈ చిత్రంలో ప్రతీ ఒక్క ఆర్టిస్టు అద్భుతంగా నటించారు.
గౌతమ్ మంచి పాటలను అందించారు. చిన్న సినిమాలను తీయడం కంటే ప్రమోట్ చేయడం, రిలీజ్ చేయడం చాలా కష్టం. అందరూ ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుందన్నారు. ఈ మూవీని తీర్థ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరువీధుల సంధ్య నిర్మిస్తున్నారు. పార్థసారథి కొమ్మోజు దర్శకత్వం వహిస్తున్నారు.



## ఏంట్రా బాబూ ఈ అమ్మాయి..
### అందంలో అప్సరస..

ఒక వైపు క్యూట్ లుక్స్‌తో, మరోవైపు అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో అమ్మకు తగ్గ కూతురు అనిపించుకుంటోంది ఈ ముద్దుగుమ్మ. మొదటి సినిమాతోనే నటిగా తనలోని ప్రతిభను చాటుకుని, టాలీవుడ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించింది. నిజానికి వాణి విశ్వనాథ్ తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వందలాది సినిమాలు చేసి అప్పట్లో అగ్ర నటిగా నిలిచారు. ఇప్పుడు ఆమె కూతురు కూడా అదే బాటలో బహుభాషా నటిగా ఎదగాలని ప్లాన్ చేస్తోంది. 'మటన్ సూప్' సినిమా చూసిన చాలా మంది ప్రేక్షకులకు మొదట్లో వర్ష.. వాణి విశ్వనాథ్ కూతురనే విషయం తెలియదు. కానీ ఈ విషయం సోషల్ మీడియా ద్వారా బయటకు రావడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. "అచ్చం అమ్మలాగే చాలా అందంగా ఉంది, భవిష్యత్తులో టాలీవుడ్‌లో పెద్ద స్టార్ హీరోయిన్ అవుతుంది" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అమ్మ అండదండలతో పాటు, స్వయంకృషితో టాలీవుడ్‌లో నిలదొక్కుకోవడానికి ప్రయత్నిస్తున్న వర్షా విశ్వనాథ్ రాబోయే రోజుల్లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో అలరించడానికి సిద్ధమవుతోంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**